# మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 289 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం, 27 సెప్టెంబర్ 2026 | పేజీ : 4







పూరిగుడిసెలు లేని తెలంగాణే..

# ప్రభుత్వ లక్ష్యం

విడతల వారీగా ప్రతి అర్హ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

పేదల సంక్షేమమే ధ్యేయం పనిచేస్తున్నాం..

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2 లో

మున్సిపాలిటీ అభివృద్ధికి

# నిధులివ్వండి

- పెండింగ్ పనులు పూర్తి చేసి మౌలిక వసతుల సమస్యలు పరిష్కరించాలి
- గతంలో మంజూరైన రూ.25 కోట్లు, ఎన్నికల సమయంలో మంజూరైన రూ.18.9 కోట్లను విడుదల చేయాలి
- రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



చాకలి ఐలమ్మ ఆశయాలు

# స్ఫూర్తిదాయకం

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

చాకలి ఐలమ్మ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.శనివారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చాకలి ఐలమ్మ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. - మన చౌరాస్తా, జనగామ



4 లో



3 లో

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు

# ముల్కనూర్ విద్యార్థిని



## పూరిగుడిసెలు లేని తెలంగాణే

# ప్రభుత్వ లక్ష్యం

- విడతల వారీగా ప్రతి అర్హ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు
- పేదల సంక్షేమమే ధ్యేయం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** పూరిగుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 500 మంది అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ, ఆర్థిక పరిస్థితి ప్రతికూలంగా ఉన్నప్పటికీ పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. రెండో విడతలో అదనంగా ప్రతి నియోజకవర్గానికి మరో 2,000 ఇళ్లు కేటాయిస్తామని, అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి చేసుకునేందుకు రూ.2 లక్షల నుండి రూ.3 లక్షల వరకు సాయం అందిస్తామన్నారు. జనగామలో నివాసయోగ్యం కాని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల



మరమ్మతులకు రూ.2 కోట్లు, మున్సిపాలిటీ అభివృద్ధికి మొదటి విడతగా రూ.25 కోట్లు తక్షణమే మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మహిళా సంఘాలకు రూ.70 వేల కోట్లకు పైగా సున్నా వడ్డీ రుణాలు అందించామని, నిరుద్యోగుల కోసం ఇప్పటికే 72 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి హామీలను నెరవేర్చిందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, జనగామ మున్సిపాలిటీ అభివృద్ధికి గతంలో మంజూరైన రూ.18.90 కోట్ల నిధుల పనులను త్వరగా ప్రారంభించాలని, వడ్లకొండశామీర్‌పేట్ రోడ్డు విస్తరణ, గండిరామారం పంపుల మరమ్మతు పనులను చేపట్టాలని మంత్రిని కోరారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, అర్హులైన పేదలందరికీ సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు యంత్రాంగం నిరంతరం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, ఆర్డీఓ గోపీరాం, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.













## జనగామ డీసీసీ కార్యాలయంలో మంత్రి పొంగులేటి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. DCC అధ్యక్షురాలు ధన్వంతి లకావత్, YTDA మెంబర్ డాక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మంత్రి ముందుగా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశమై క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి అధికారు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా శాశ్వత డీసీసీ కార్యాలయానికి స్థలం కేటాయించాలని అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ కోరగా, పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రూపొందించిన "సారథి యాప్"ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనగామ మున్సిపాలిటీ అభివృద్ధికి

# నిధులు విడుదల చేయాలి

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసి పెండింగ్ పనులను పూర్తి చేయాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా మున్సిపల్ కార్యాలయంలో రూ.1.77 కోట్ల విలువైన 16 చెత్త సేకరణ ఆటోలు, జేసీబీలను ప్రారంభించి, 54 మంది కార్మికులకు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం డంపింగ్ యార్డ్ షెడ్, మురుగు నీటి శుద్ధి ప్లాంట్ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు, 99 మంది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశాలు, 500 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మంజూరైన రూ.25 కోట్లు, ఎన్నికల సమయంలో మంజూరైన రూ.18.9 కోట్ల నిధులను తక్షణమే



విడుదల చేయాలని మంత్రిని కోరారు. షామీర్‌పేట వద్ద ప్రమాదాల నివారణకు అప్రోచ్ రోడ్డు నిర్మించాలని, గండిరామారంలో వరద నీటిలో మునిగిన పంపులను బాగుచేసి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, సంక్షేమ పథకాలు అందించాలని కోరారు.

# కొడ్వటూరులో ఐలమ్మ విగ్రహావిష్కరణ

**పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో జనగామ ప్రాంతానిది కీలక పాత్ర అని, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామంలో శనివారం నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ఆమె విగ్రహాన్ని ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాం, రజాకార్ల అణచివేతను ఎదురొడ్డి నిలిచిన ధీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అయితే, తొలి మహిళా పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని గుర్తుచేశారు. ఐలమ్మను కేవలం ఒక కులానికో, సామాజిక వర్గానికో పరిమితం చేయకుండా సమాజ శ్రేయస్సు కోసం పోరాడిన మహనీయురాలిగా గౌరవించాలని పిలుపునిచ్చారు. సాయుధ పోరాటంలో 4 వేల మంది అమరులయ్యారని, బైరాన్‌పల్లిలో 130 మంది ప్రాణాలు కోల్పోయిన విషాదకర చరిత్రను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం, భూమి, హక్కుల కోసం సాగిన ఈ ప్రజా పోరాటాల స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.



# రాంనగర్ కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీ ఎన్నిక

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** మండలంలోని రాంనగర్ గ్రామ కాంగ్రెస్ శాఖ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా భూక్య చంద్రు, ప్రధాన కార్యదర్శిగా డప్పు సృజన్, ఉపాధ్యక్షుడిగా కుమ్మం మల్లేష్, కోశాధికారిగా ఎస్.డి. ముజీఫ్, కార్యదర్శిగా డప్పు అజయ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్య చంద్రు మాట్లాడుతూ.. భీమదేవరపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు.



# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ముల్కనూర్ విద్యార్థిని

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-17 కబడ్డీ పోటీల్లో ముల్కనూర్ నమూనా కళాశాల విద్యార్థిని ఎల్తూరి శ్రావణి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ప్రస్తుతం ఆమె కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది.జిల్లా స్థాయి పోటీల్లో తన ప్రతిభను చాటిన శ్రావణి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా విద్యార్థినిని అభినందించి, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

# మాజీ ప్రజాప్రతినిధుల ఆందోళన

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామపంచాయతీకి చెందిన ఏడుగురు మాజీ వార్డు సభ్యులు తమ హయాంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు అందకపోవడంతో పురుగుల మందు డబ్బాలతో ఆందోళన చేపట్టారు. తమకు రావాల్సిన బిల్లుల విషయంలో అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా మాజీ వార్డు సభ్యులు మాట్లాడుతూ.. తమ పదవీకాలంలో గ్రామాభివృద్ధికి సుమారు రూ.5 లక్షలు వెచ్చించామని తెలిపారు. అప్పటి ప్రత్యేక అధికారి పాలనలో తాము పెట్టిన ఖర్చులకు బిల్లులు డ్రా చేసుకోలేదని, ప్రస్తుతం పనులు పూర్తయినప్పటికీ తమకు బిల్లులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. బిల్లులు అందకపోవడంతో అప్పుల భారం పెరిగిపోయిందని, చేసేదేమీ లేక పురుగుల మందు డబ్బాలతో ఆందోళనకు దిగాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి తమకు రావాల్సిన బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కొతి అరుణ, రమ పాల్గొన్నారు.





# లాన్ టెన్నిస్‌లో రాణించాలి

**వరంగల్ పీఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు మన్నం వెంకటేశ్వర్లు**

**వరంగల్, మన చౌరాస్తా :** విద్యార్థులు లాన్ టెన్నిస్‌లో ప్రతిభను పెంపొందించుకుని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని వరంగల్ పీఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు, లాన్ టెన్నిస్ పోటీల కన్వీనర్ మన్నం వెంకటేశ్వర్లు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పాఠశాలల అండర్ 14, అండర్ 17 బాలబాలికల లాన్ టెన్నిస్ సెలెక్షన్స్ హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించడంతో పాటు నిరంతరం సాధన చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు పీఈటీలు కృషి చేయాలని అన్నారు. సెలెక్షన్స్‌లో పాఠశాలల నుంచి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వరంగల్ పాఠశాలల క్రీడల కార్యదర్శి పుల్ల అనిల్ కుమార్, పీడీలు జన్ను బాబు, వెంకటేశం, పాషా, సమ్మయ్య, సలార్, పాక శ్రీనివాస్, రఘువీర్, కరిత, హేమలత, స్వరూప, మల్లయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

**డీఐఈఓ జితేందర్ రెడ్డి**




**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థులు అంకిత భావం, క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని జనగామ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (DIEO) జితేందర్ రెడ్డి సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ నాముని పావని కుమారి అధ్యక్షతన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన 'ఫ్రెషర్స్ డే' వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ కాలేజీల్లో లభించే ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ల్యాబ్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాల విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలాంటిదని ప్రిన్సిపల్ పావని కుమారి పేర్కొన్నారు. కేవలం ఉద్యోగం కోసమే కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని స్టాఫ్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మరిపెల్ల రవి ప్రసాద్, అధ్యాపక అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరంగల్ ఆర్టీసీ బస్టాండ్ సమాచారం కోసం మొబైల్ నంబర్ 9959226057



**వరంగల్, మన చౌరాస్తా :** ప్రయాణికులకు బస్సు సర్వీసుల వివరాలను వేగంగా అందించేందుకు వరంగల్ బస్ స్టాండ్ లో 9959226057 మొబైల్ నంబర్ అందుబాటులో ఉన్నట్లు హన్మకొండ డిపో మేనేజర్ (DM) భూక్యా ధరంసింగ్ తెలిపారు. ఈ ఫోన్ నంబర్ 24 గంటలూ సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ నంబర్ ద్వారా దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రూట్ వివరాలతో పాటు సిటీ బస్సుల సమాచారం కూడా పొందవచ్చు. ముఖ్యంగా వరంగల్, హనుమకొండ, కాజీపేట మార్గాల్లో నడిచే రూట్ నంబర్లు 1, 1B, 3, 11 బస్సులు ఉదయం 5:30 నుండి రాత్రి 8:30 గంటల వరకు ప్రతి 5 నిమిషాలకు అందుబాటులో ఉంటాయని డీఎం తెలిపారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.



# గొర్రెలకు బీమా, సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా:** గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని గొర్రెలు, మేకల పెంప కందారుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బీమా సౌకర్యాన్ని సమర్థంగా అమలు చేయడంతో పాటు పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న గొర్రెల పెంపకం దారుల ప్రాథమిక సహకార సంఘాల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని కోరారు.ముల్కనూర్‌లోని స్వతంత్ర సమరయోధుల భవన్‌లో మండల అధ్య క్షుడు ఆదరి రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన అవ గాహన సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబో యిన లింగయ్య మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం గొర్రెలు, మేకలు, పాడి గేదెలకు బీమా సౌకర్యం ప్రకటించిం దన్నారు. వ్యవసాయ బీమా సంస్థ, విజయ డెయిరీ, గొర్రెల అభివృద్ధి సంస్థల ఒప్పందంతో తొలిదశలో 71 వేల గొర్రెలు, మేకలకు బీమా కల్పించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు.ఒక్క గొర్రెకు రూ.88 బీమా ప్రీమియం చెల్లించి కేవలం రూ.3 వేల సహాయం అందించడం సరిపోదని, నష్టపరిహారా న్ని రూ.20 వేలకు పెంచాలని లింగయ్య డిమాండ్ చేశారు. బీమా పథకాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే అమలు చేయాలని కోరారు.అదే సదస్సులో జిల్లా గొర్రెల అభివృద్ధి శాఖ సహాయ సంచాలకుడు బాలకిషన్ మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకం దారుల ప్రాథమిక సహకార సంఘాల పదవీకాలం ముగిసి పదేళ్లు గడిచినా ఎన్నికలు నిర్వహించకపో వడం వల్ల సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని తెలిపారు. ప్రస్తుతం ఈ సంఘాలు సహకార చట్టం పరిధిలోకి వచ్చినందున ఓటరు జాబితాలు రూపొందించి, సహకార శాఖ అనుమతితో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందని చెప్పారు. అన్ని సంఘాలు వెంటనే ఓటరు జాబితాలు సిద్ధం చేసుకుని ఎన్నికలకు సన్నద్ధం కావాలని సూచించారు.కార్యక్రమంలో బండారి నారాయణ, హాజర రవి, మేకల వెంకన్న, గద్ద కుమారస్వామి, గుంటి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలు

# స్ఫూర్తిదాయకం

### ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, మన చౌరాస్తా :** చాకలి ఐలమ్మ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.శనివారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగ తుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చాకలి ఐలమ్మ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. భూమి, ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన పోరాటం సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సామాజిక న్యాయం, సమానత్వం, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భావితరాలకు ఆమె జీవితం మార్గదర్శకమని తెలిపారు.అదే విధంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కుల సంఘాల ప్రతినిధు లు, సభ్యులు, అధికారులు అందరూ పాల్గొని, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమా లలు వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి ఎన్.ఎల్. నరసింహ రావు, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక రాములు, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల బాలరాజు, కుమ్మరి సంఘం అధ్యక్షులు ఎద్నూరి బుచ్చయ్య, అభినాష్, ఇతర కుల సంఘ సభ్యులు, జిల్లా అధికారులు, ఐడిఓసి సిబ్బంది, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.






Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**